పత్రికాప్రకటన                                        కాకినాడ, ఆగస్టు 28, 2018.

బ్యాంక్ లింకేజికు సంబంధించి వచ్చే సెప్టెంబర్ 25కి లక్ష్యాలను నూరు శాతం సాధించాలని జిల్లా కలక్టర్ కార్తికేయ మిశ్రా డిఆర్‌డిఏ పిడిని ఆదేశించారు. మంగళవారంనాడు కాకినాడ కలక్టరేట్‌లో డిఆర్‌డిఏ, మెప్మా అధికారులతో బ్యాంక్ లింకేజి, స్త్రీ నిధి, ఉన్నతీ తదితర పథకాల లక్ష్యాల సాధనపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలక్టర్ కార్తికేయ మిశ్రా మాట్లాడుతూ రాజానగరం, యు.కొత్తపల్లి, శంఖవరం, కోటనందూరులో బ్యాంక్ లింకేజి లక్ష్యాల సాధనలో వెనుకబడివుందని, ఒక వారం రోజుల్లో లక్ష్యాల సాధనలో ప్రగతి ఉండాలని వచ్చే సెప్టెంబర్ 25 నాటకి నూరు శాతం లక్ష్యాలు సాధించాలన్నారు. స్త్రీ నిధిలో 60 శాతం లక్ష్యాలు సాధించారని, సెప్టెంబర్ 20 నాటికి నూరు శాతం లక్ష్యాలు సాధించాలని, మే నుండి ఆగస్టు నెల వరకు ఉన్న పెండింగ్‌ను పూర్తి చేయాలన్నారు. చింతూరు, రంపచోడవరంలో స్త్రీ నిధి లక్ష్యాలను త్వరితగతిన పూర్తి చేయాలని పిడి డిఆర్‌డిఏను కలక్టర్ ఆదేశించారు. చింతూరు, అడ్డతీగల, జగ్గంపేట, రంపచోడవరం, తుని తదితర మండలాలలో స్త్రీ నిధి లక్ష్యాలు ఈ నెలాఖరుకు పూర్తి చేయాలన్నారు. ఉన్నతి పథకంలో 17044 లక్ష్యాలు అధిగమించామని, ఆర్థిక పరంగా 1891 గ్రౌండింగ్ పూర్తి చేశామని, నూరు శాతం లక్ష్యాలు పూర్తి చేయాలన్నారు. ఎస్‌టి సబ్ ప్లాన్‌లో ఉన్నతికి సంబంధించి నిధులు రానందున మంజూరుకు సెర్ప్ సిఇఒకు లేఖ వ్రాయాలని డిఆర్‌డిఏ పిడిని కలక్టర్ ఆదేశించారు. రాజానగరంలో ఎవెన్యూ ప్లాంటేషన్‌కు సంబంధించిన పనులు పూర్తి చేయాలన్నారు. ఉద్యానవనానికి సంబంధించి చింతూరులో క్షేత్ర స్థాయిలో తనిఖీలు నిర్వహించి, పెండింగ్‌లో ఉన్న 97పనులను పూర్తి చేయాలన్నారు. మెప్మాలో ఎస్‌హెచ్‌జిల ఏర్పాటుకు సంబంధించి వచ్చే వారానికి ప్రగతి చూపించాలని మెప్మా పిడిని కలక్టర్ ఆదేశించారు. సమావేశాలు ఏర్పాటు చేసి , జీవన విధానాలు, బ్యాంక్ లింకేజీ మొత్తం లక్ష్యాలను డిశంబర్ చివరి నాటికి పూర్తి చేసి ప్రగతి సాధించాలని కలక్టర్ సూచించారు. చంద్రన్న బీమా, చంద్రన్న పెళ్ళి కానుక, ఉన్నతి పథక లక్ష్యాలను డిశంబర్ నాటికి పూర్తి చేయాలని కలక్టర్ ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఏ పిడి మధుసూదన రావు, మెప్మా పిడి వై.ఉమామహేశ్వరరావు, ఏపిడిలు తదితరులు పాల్గొన్నారు.

( సమాచార శాఖ చే జారీ )